క్లుప్తంగా

'ఇందిరమ్మ' సర్వేను పూర్తి చేయాలి



పెనుబల్లి: సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ రాజేంద్ర గౌడ్

పెనుబల్లి/వేంసూరు: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ తెలిపారు. పెనుబల్లిలోని ఉప్పలచెలకలో, వేంసూరులోని చౌడవరంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. పొరపాట్లు లేకుండా ఈ నెలాఖరులోగా సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ రాజు, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

పంట అవశేషాలను కాల్చొద్దు..

ఎర్రుపాలెం: వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులు కోతలు పూర్తయ్యాక వాటి అవశేషాలు(వ్యర్థాలు) కాల్చకుండా నేలలో కలియదున్నాలని వ్యవసాయ శాఖ ఏడీఏ స్వర్ణ విజయచంద్ర అన్నారు. సోమవారం మండలంలోని చొప్పకట్లపాలెంలో పంట అవశేషాలను కాల్చి వేసిన పంట పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఏఓ సాయిశివ, ఏఈఓలు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు ఘన నివాళి

పెనుబల్లి/తల్లాడ: మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను సోమవారం పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీయంబంజర్ రింగ్ సెంటర్‌లో నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్, నాయకులు వెంకటేశ్వరరావు, రామారావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కాంతయ్య, కోటారెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.

సురక్షిత గ్రామాల నిర్మాణానికి కృషి చేద్దాం

కొణిజర్ల: మానవ అక్రమ రవాణా లేని, బాల్య వివాహ రహిత, బాలికలపై లైంగిక దాడులు లేని సురక్షిత గ్రామాలను నిర్మించడానికి అందరూ కలిసి కట్టుగా సహకరించాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బాధ్యుడు నరసింహారావు అన్నారు. స్కోప్ ఆర్డీ మై ఛాయిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల బాలికలు అప్రమత్తంగా ఉండి అనుమానం వస్తే తక్షణమే 100, లేదా 1098 నంబర్లకు కాల్ చేయాలన్నారు. ఆన్‌లైన్ మోసాల గురించి 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో స్కోప్ ఆర్డీ కోఆర్డినేటర్ సుజాత, పారా లీగల్ వాలంటీర్ మాధవీలత, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బస్ జాతాను జయప్రదం చేయండి

మధిర: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆశ కార్యకర్తల బస్ జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు శీలం నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు సోమవారం మధిర ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బస్ జాతా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ యాత్ర ఈనెల 26న ఖమ్మం జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పడకంటి మురళి, వేముల లక్ష్మి, వేల్పుల వసంత, జ్యోతి, విజయలక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

తల్లాడ: తల్లాడలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్, పలువురు అధికారులు హాజరైనప్పటికీ ఒకే ఒక్క దరఖాస్తు వచ్చింది. తల్లాడ రెవెన్యూలో దామవరపు నరసింహారావు అనే వ్యక్తి తన భూమిలో సాగు చేసుకొనేందుకు అడ్డు పడుతున్నాడని తొండపు భాగ్యలక్ష్మీ విన్నవించుకుంది. తల్లాడ ఇన్‌చార్జ్ తహసీల్దార్ వనజ సెలవు పెట్టగా కల్లూరు తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా వాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ట్యాక్సీ డ్రైవర్ల సంఘం ఎన్నిక

పెనుబల్లి: పెనుబల్లి మండల ట్యాక్సీ డ్రైవర్లు, ఓనర్ల అసోషియేషన్ అధ్యక్షుడిగా రామాల నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అన్నపురెడ్డి రవికుమార్‌ను, కార్యవర్గ కార్యదర్శులుగా మల్లెల సాయి, బెజవాడ సురేష్, అనంతోజు రామాచార్యులను ఎన్నుకున్నారు. వీరికి సీఐటీయూ నాయకులు గాయం తిరుపతిరావు అభినందనలు తెలిపారు.

రోడ్డు టెర్రర్..



కిష్టారం - సత్తుపల్లి మధ్యలో ప్రమాదకరంగా ఉన్న మలుపు



అధ్వానంగా దుమ్ము ధూళి

సత్తుపల్లి సింగరేణి బైపాస్‌రోడ్ యమ డేంజర్

- ఈ 3 కి.మీ. దాటితే గండం గడిచినట్లే
- డివైడర్లు లేక నిత్యం ప్రమాదాలు
- మృత్యువాత పడుతున్న ప్రయాణికులు

సత్తుపల్లిటౌన్: ఆ మూడు కిలోమీటర్ల ప్రయాణం దినదిన గండమే.. ఈ కొంచెం దూరం దాటితే గండం గడిచినట్లే.. నిత్యం ప్రమాదాలతో సత్తుపల్లి సింగరేణి బైపాస్‌రోడ్ రక్తమోడుతోంది. ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదాలకు నెలవుగా మారటంతో వాహనదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. వాహనాల రద్దీకి తోడు బొగ్గు దూళి కళ్లల్లో పడుతుంటంతో ద్విచక్ర వాహనదారులు సత్తుపల్లి - కిష్టారం మధ్య వాహనం నడిపేటప్పుడు నానా యాతన పడాల్సి వస్తోంది. దాదాపుగా 15 ఏళ్లుగా ఈ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నా.. అనేక మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. మరికొంత మంది క్షతగాత్రులై దీన పరిస్థితి నెలకొంటోంది. నిత్యం ప్రమాదాలకు అడ్డాగా మారింది.

వాహనాలతో నిత్యం రద్దీ..

సత్తుపల్లి-కిష్టారం మధ్యన జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల పొడవున వాహన రద్దీ అధికంగా ఉంటుంది. ఈ మార్గంలో నుంచే జేవీఆర్ ఓపెన్ కాస్టు, కిష్టారం ఓపెన్‌కాస్టుల నుంచి వందలాది టిప్పర్లు, లారీలు బొగ్గు రవాణా చేస్తుంటాయి. దీంతో ఈ మార్గం పొడవునా బొగ్గు దుమ్మూధూళి, మసితో వాహన చోదకులకు నరకం చూపిస్తుంది. రోడ్డుపై బొగ్గు దుమ్ము పేరుకుపోయి జారుతుంది. ఈ మూడు కిలోమీటర్ల మధ్యలో మలుపులు కూడా ఉండటం.. వేగ నియంత్రణలు లేకపోవటం ప్రజలు నిత్యం అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే యమడేంజర్‌గా మారుతుంది.

నివారణ చర్యలు చేపడతాం..



రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సత్తుపల్లి-కిష్టారం మధ్య సింగరేణి బైపాస్‌రోడ్‌లో బ్లాక్ స్పాట్స్ గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు బ్లింకర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాద సూచక బోర్డులు ఏర్పాటు చేస్తాం.

– టి.కిరణ్, సీఐ, సత్తుపల్లి

దుబ్బ కళ్లలో పడుతోంది..



సత్తుపల్లి-కిష్టారం మధ్య రహదారిపై సెంటర్ డివైడర్ లేకపోవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం.. మసి దుబ్బ కళ్లలో పడుతుండటంతో వాహనాలు నడపటం కష్టంగా మారుతుంది. ప్రమాదాలను అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– వి.పిచ్చయ్య, సత్తుపల్లి

డివైడర్ లేకపోవటంతో..

2005లో సింగరేణి బొగ్గు తవ్వకాలు సత్తుపల్లిలో ప్రారంభం కావటంతో 2008లో బైపాస్‌రోడ్‌ను నిర్మించారు. సెంటర్లో డివైడర్ లేకపోవటంతో ఈ రహదారి ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వేగ నియంత్రణ లేకపోవటంతో అనేక మంది మృత్యువాతపడగా చాలా మంది క్షతగాత్రులైతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సింగరేణి బైపాస్‌రోడ్‌కి సెంటర్ డివైడర్ ప్రతిపాదన ఎప్పటి నుంచో ప్రజలు కోరుతున్నప్పటికీ ఇంకా అమలుకు నోచుకోక పోవటంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.

ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. వైరా నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మండలాల్లో మోడల్ హౌసింగ్ నిర్మాణంలో భాగంగా సోమవారం వైరాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. స్థానిక తహసీల్‌లో నిర్మించే మోడల్ భవనం మండల ప్రజల సందర్శనార్థం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్, టీపీసీసీ కార్యదర్శి రంగారావు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కళాకారుల వినతి..

వైరా: కళా ప్రదర్శనలకు నియంగా ఉన్న వైరా పట్టణంలో కళా భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. వైరా కళాకారులు సోమవారం ఎమ్మెల్యే రాముల్‌నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు మాట్లాడారు. కార్యక్రమంలో కళాకారులు కుటుంబరావు, చల్లా కృష్ణారావు, వెంకటేశ్వరరావు, పాషా, రామారావు, గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గణిత మేధావి రామానుజన్



ప్రశ్నాపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

మధిర: గణితాభివృద్ధిలో రామానుజన్ సేవలు అనిర్వచనీయమని మాటూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అన్నారు. రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, చిత్రలేఖన పోటీలు నిర్వహించి.. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావుసాయి, కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, చౌడవరపు సునీత, ఆర్.బి శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, లావుడ్య రవికుమార్, ఎం వరప్రసాద్, పగిడిపల్లి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక బాలభారతి విద్యాలయంలో..

తల్లాడ: స్థానిక బాలభారతి విద్యాలయంలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ నంబర్ 1729 ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కేఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ రామారావు, ఏఓ శశాంక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు

వేంసూరు: జాతీయ గణిత దినోత్సవన్ని పురస్కరించుకొని అల్లు రాఘవరెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్టును సత్తుపల్లి, వేంసూరు మండలాల స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పాటవ నిర్వహించారు. సోమవారం మండలంలోని కుందుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన పరీక్షలు నిర్వహించారు.అనంతరం పాఠశాల వంటషెడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఐ రిటైర్డ్ ఎఫ్ఆర్ఓ మందపాటి సత్యనారాయణరెడ్డి రూ. 2లక్షలు వితరణ చేశారు. పరీక్షలను కుటుంబ సభ్యులు జయశ్రీ, సత్యవతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి ప్రారంభించారు. ఈ పరీక్షలో వేంసూరు జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి సీహెచ్ భావ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలువగా ఆమెకు రూ.5వేలు అందించారు. అదే విధంగా ద్వితీయ స్థానంలో బి.సహస (మర్లపాడు జెడ్పీహెచ్ఎస్)కు రూ.4 వేలు, తీతీయ స్థానంలో నిలిచిన సుశాంత్‌కు రూ.3వేలు నగదు అందించారు. అదే విధంగా ఏడుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల్లో భాగంగా ఒక్కొక్కరికి రూ.1,500 అందజేశారు. కార్యక్రమంలో కమిటీ భాద్యులు వీరస్వామి, సుధాకర్‌రెడ్డి, అల్లు అనిత, రామకృష్ణరెడ్డి, బండి వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, సత్తుపల్లి, వేంసూరు మండలాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



సీఎం కప్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌కి ఎంపికైన విద్యార్థిని యువ వర్షిణి



రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బాణాపురం విద్యార్థినులు

ముదిగొండ: ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్పు క్రీడల్లో మేడేపల్లి, బాణాపురం విద్యార్థులు రాష్ట్ర క్రీడలకు ఎంపికనట్లు హెచ్ఎం బి.నాగేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి తెలిపారు. మండలపరిధిలోని మేడేపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎం.యువ వర్షిణి రాష్ట్రస్థాయి సీఎం కప్ ఫుట్‌బాల్‌కి ఎంపిక కాగా.. బాణాపురం పాఠశాల విద్యార్థులు టి.శ్రీ హర్షిణి, వి.వెన్నల, బి.రేవతి అండర్17 బాలికల క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

సీఎం కప్ క్రీడాకారులకు అభినందన..

ఎర్రుపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీఎం కప్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న మహిళా విభాగం జట్టు క్రీడాకారులను ఎంపీడీఓ సురేందర్, ఎంఈఓ మురళీమోహన్‌రావు, ఎంపీఈఓ శ్రీలక్ష్మీ, పీఈటీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ జమలయ్య, పీఈటీలు సత్యనారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, త్రిపుర, అజీమ్, గోపిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులున్నారు.

నేత్రనిధికి నేత్రదానం

మధిర: మధిర పట్టణానికి చెందిన సముద్రాల వెంకటేశ్వరరావు(80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆయన నేత్రాలను ఖమ్మం నేత్ర నిధికి అందజేశారు. అంధత్వంతో బాధపడే వారికి నేత్రాలను అందించే గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు మధిర ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యావసరాలు పంపిణీ

వైరా: వైరాకు చెందిన రేచర్ల ఉషారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని వైరా ఫిషరీస్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు నిత్యావసర సామగ్రి అందజేసి భోజనం పెట్టించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ జైపాల్ చిన్నారులకు భోజనం వడ్డించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు(వైవీ) ఉషారాణిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు, సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆది రజిని, మాదినేని పాపారావు, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్‌తో రైతులకు లాభాలు

కొణిజర్ల: వరి సాగు చేస్తున్న రైతులు కూలీలతో వరి నాటించే విధానం కన్నా డ్రమ్ సీడర్‌తో విత్తనాలు విత్తుకుంటే ఖర్చు తగ్గి అధిక లాభాలు సాధించవచ్చని ఏఓ డి.బాలాజి సూచించారు. సోమవారం కొణిజర్లలో రైతు గూడె శేఖర్ డ్రమ్ సీడర్‌తో వరి విత్తనాలు విత్తుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు డ్రమ్ సీడర్‌తో వరి విత్తనాలు పెట్టుకునే రైతులు కల్టివేటర్, రోటావేటర్‌తో రెండు మూడు సార్లు కలియదున్నాలన్నారు. ఎకరానికి 10 కేజీల వరి విత్తనాలు ముందు రోజు నానబెట్టుకుని, మొలకెత్తిన అనంతరం డ్రమ్ సీడర్‌తో విత్తుకోవాలన్నారు. దీంతో సాధారణ పంట కంటే పది రోజులు ముందుగానే కోతకు వస్తుందన్నారు. తక్కువ నీటితో పండించుకోవచ్చని, కూలీల కొరత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇవ్వండి

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్‌తో పాటు రెమ్యూనరేషన్ చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జనరల్ సెక్రటరీ కె.వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ యోగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబులను కలిసి వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బోనకల్: ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు విమర్శించారు. మండలంలోని నారాయణపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి సోమవారం పాలాభిషేకం చేసి మాదారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీను, ప్రసాద్, కొండ, నాగేశ్వరరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కనకయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో ముస్తాబైన చర్చి

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

కల్లూరురూరల్/ఎర్రుపాలెం: జగత్ రక్షకుడైన ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు, ఎర్రుపాలెం మండలంలోని చర్చిలు ముస్తాబు అయ్యాయి. చర్చిలకు రంగులు వేసి విద్యుత్ దీపాలు అలంకరించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు తమ ఇళ్లపై స్టార్లు ఏర్పాటు చేశారు.



కల్లూరురూరల్: పెద్ద కోరుకొండిలో..

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కల్యాణ మండపాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విచారణ గురువులు పూజా కార్యక్రమం నిర్వహించి అందరికీ ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలల్లో చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలు, పలు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడవాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

పేద మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు అందిస్తున్న దయానంద్

కల్లూరు: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కల్లూరులోని అంబేడ్కర్‌నగర్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదగా రూ.50 వేల విలువైన చీరలను 230 మంది నిరుపేద మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, నాయకులు నగేష్, దేవదాస్, చందర్‌రావు, సత్యంబాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మధిర: కేక్ కట్ చేస్తున్న అధికారులు



ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న అధికారులు



బోనకల్‌లో కేక్ కట్ చేస్తున్న అధికారులు, పాస్టర్లు



సత్తుపల్లిటౌన్: విశ్వశాంతి విద్యాలయంలో..

ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న పీఓ నర్సింహారావు

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం జేవీఆర్ ఓసీలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ ఎం.వి.నర్సింహారావు పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను దశాబ్దకాలంగా తీర్చటంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదే విధంగా సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పీఈ రమణారావు, మేనేజర్ రామకృష్ణ, రక్షణ అధికారి గోపి కిషోర్, ఏఐటీయూసీ నాయకులు కిషోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు బాలాజీ, సంక్షేమ అధికారి విజయసందీప్ పలుగొన్నారు.

జాతీయ వినియోగదారుల..

సత్తుపల్లి: పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వాణిజ్య విభాగం ఆధ్వర్యాన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ ఎస్.గోపి మాట్లాడారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఒరుగంటి చెన్నారావు, కృష్ణారావు, ఖాండ్‌పాషా పాల్గొన్నారు.

26న సీపీఐ ఆవిర్భావ వేడుకలు



వైరాలో మాట్లాడుతున్న యర్రా బాబు

వైరా: ఈ నెల 26న ఖమ్మంలో నిర్వహించే సీపీఐ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు అన్నారు. సోమవారం వైరా సీపీఐ కార్యాలయంలో.. సీనియర్ కార్యకర్త ఎస్‌కే షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా రామకృష్ణ, గారపాటి అశోక్, జీవీఆర్, బండారుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో..

చింతకాని: మండలంలోని బస్వాపురంలో సోమవారం నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన, రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామల్లో పార్టీ పతాకావిష్కరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, జిల్లా సమితి సభ్యులు ఏసు, మోహన్‌రావు, శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

బెస్ట్ ప్లేయర్‌గా రోహన్

తల్లాడ: అమెరికాలో యన్నం శ్రీనివాసరెడ్డి, పద్మ దంపతుల కుమారుడు ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్ 2024కు నిలిచాడు. తల్లాడ మండలానికి చెందిన భారతీయ అమెరికన్ అయిన యన్నం రోహన్ డ్రైవర్ డెల్ బాయ్స్ హైస్కూల్ సోకేర్‌లో న్యూ జెర్సీ రాష్ట్రంలో అమెరికా ఇంటర్మీడియట్ కళాశాల స్థాయిలో ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా ఉత్తమ ర్యాంక్ సాధించాడు. ఫుట్‌బాల్ ఆటలో బెస్ట్ డిఫెన్స్ ప్లేయర్, థర్డ్ ఇయర్ వర్సిటీ అవార్డులను గెల్చుకున్నాడు. కుర్నవల్లికి చెందిన ప్రవాస భారతీయుడు పలు అవార్డులను గెల్చుకోవడం పట్ల గ్రామస్తులు సోమవారం అభినందనలు తెలిపారు.



అవార్డులు గెల్చుకున్న రోహన్

మహాసభలను జయప్రదం చేయాలి

చింతకాని/ఎర్రుపాలెం/పెనుబల్లి: ఈ నెల 28, 29, 30వ తేదీల్లో నల్గొండలో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఎంఈఓ ఎస్. సత్యనారాయణ తెలిపారు. సోమవారం వారు చింతకానిలోని నేరడ ఉన్నత పాఠశాల ఆవరణలో, ఎర్రుపాలెం, పెనుబల్లిలోని వీయంబంజర్ జెడ్పీ ఉన్నత పాఠశాల్లో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామారావు, వీరస్వామి, ప్రసాద్, హనుమంతు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, సభ్యులు రామనర్సింహారావు, కృష్ణారావు, నర్సింహారావు, లక్ష్మయ్య, నాగమణి, సుందర రామరాజు, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.



చింతకాని: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు